

# శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీసాయి స్వామివార్ల దేవస్థానం

శివాలయం వీధి, అమలాపురం

స్థాపితం : 1947

## లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

### " రుద్రాక్ష – సర్వజగద్రక్ష"




**మాచిరాజు రవి కుమార్, ఛైర్మన్,** వంశపారంపర్య ధర్మకర్త

8-2-35, మాచిరాజు వీధి, అమలాపురం

Mobile: +91 99633 22200, 93478 22200

E-mail: smrdevasthanam@gmail.com | www.smrdevasthanam.com

follow us on : smrdevasthanam YouTube smrdevasthanam

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

శ్లో || యద్ద్వారే మత్తమాతంగః - వాయువేగాస్తురంగమా:
పూర్ణేందువదనానార్యః శివపూజావిధే
ఫలం ఐశ్వర్యమీశ్వ రాదీచ్ఛేత్.

మత్తగజములు ఉత్తమాశ్వములు పూర్ణ చంద్రవదనులైన స్త్రీలు ఎవరి యుంట వుండునో అది వారు చేసిన శివపూజా ఫలితమే, ఈశ్వరానుగ్రహము వలన గాని మానవుడు ఐశ్వర్యవంతుడు కాలేడు.

గాన మానవుని తరింపచేయుటుకు **శివారాధన** కంటే సులభోపాయము లేదు. ఇహమందు ఐశ్వర్యము, పరమందు ముక్తిని, ప్రసాదించేది ఆ పరమేశ్వరుడే అని వేదశాస్త్రములు వేనోళ్ళఘోషించుచున్నవి.

శ్లో || రుద్రాక్షోపనిషద్వేద్యం మహారుద్రత్రయోజ్జ్వలమ్
ప్రతియోగి వినిర్ముక్తం శివమాత్ర పదం భజేత్

**పురాణ కథ:**

మహారుద్రుని తేజస్సుతో ప్రకాశించుచు, విఘ్నములు తొలగించునట్టియు, మంగళప్రదమయిన ఈ రుద్రాక్షోపనిషత్తు తెలుసుకోదగినది.

వేయిదివ్య సంవత్సరములు ఆ **పరమేశ్వరుని నేత్రములు** ధ్యానమునకై తెరువబడి యుండగా ఆ కనులు నుండి రాలిపడిన నీటి బిందువులు భూమిపై పడి రుద్రాక్ష మహావృక్షములుగా రూపాంతరం చెందినవి.

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

రుద్రాక్ష యొక్క మూలము బ్రహ్మ, నాళము విష్ణువు, ముఖము రుద్రుడు, బిందువు సర్వదేవతా స్వరూపము.

రుద్రాక్ష అనే పదం రుద్ర + అక్ష (కన్ను) అనే రెండు పదాల కలయిక వలన ఏర్పడింది. రుద్రాక్ష అనగా రుద్రుని అశ్రువులు (కన్నీటి బొట్లు) వాటి నుంచి పుట్టినవే రుద్రాక్షలు. రుద్రుడి అక్ష భాగము నుండి రాలిపడినందువల్ల రుద్ర + అక్ష, దుఃఖములను నాశనము చేయు గుణము కలిగినందువల్ల వీటికి రుద్రాక్షలనే పేరు సార్థకమై "రుద్రాక్షలుగా" పరిణమించాయి...పరమశివుడు మానవజాతికి ప్రసాదించిన అద్భుతవరం రుద్రాక్షలని అష్టాదశపురాణాల్లో చెప్పబడింది. సమస్త ప్రజలను అనుగ్రహించుట కొరకు, రుద్రాక్ష పేరు స్మరించిన పదిగోవులను దానము చేసిన ఫలము, కంటితో చుసిన చేతితో తాకిన రెట్టింపు ఫలము. రుద్రాక్షలతో ఆ పరమేశ్వరుని పూజించిన అతి రుద్రము చేసినంత ఫలము కలిగి వారికి అష్టైశ్వర్యములు సిద్ధించునని ఈశ్వర ఉవాచ.

## రుద్రాక్ష మహిమ :

ఒకప్పుడు విష్ణుమూర్తికి దేవతలందరూ విలువైన వజ్రవైఢూర్యాలు, సువర్ణ ఆభరణాలు సమర్పించి తమ భక్తిని తెలుపుకున్నారు. ఈ సందర్భంలో పరమశివుడు ఒక రుద్రాక్షబీజాన్ని కానుకగా పంపగా విష్ణుమూర్తి పరమానందభరితుడై ఆ రుద్రాక్షని స్వీకరించి తన చెంతనే ఉన్న మహాలక్ష్మికి అందించాడు. రుద్రాక్ష మహిమ తెలియని లక్ష్మీదేవి ఈసడింపుగా చూసింది.
సర్వసంపదలకు నిలయమైన లక్ష్మీదేవికి రుద్రాక్ష అతి స్వల్పంగా కనిపించింది. రుద్రాక్ష అపమృత్యువుని నివారించి దేహసౌఖ్యాన్నే కాక, ఆత్మశాంతిని, సౌందర్యాన్ని ప్రసాదిస్తుందనే సత్యాన్ని లక్ష్మీదేవి గ్రహించలేకపోయింది.

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

అదే సమయానికి కలహాభోజుడైన నారదుడు రంగప్రవేశం చేశాడు. నారదుడు లక్ష్మీదేవిని రెచ్చగొట్టి శివుడు రుద్రాక్షను కానుకగా పంపడాన్ని హేళనగా చూపిస్తూ శ్రీమహావిష్ణువుని చిన్నబుచ్చడమే అనీ, ఇది శివుడు పన్నిన పన్నాగమే అనీ, శివుడు బహూకరించిన రుద్రాక్షను తిరిగి శివుడికే పంపితే అది గుణపాఠంగా ఉంటుందని లక్ష్మీదేవి భావించింది.

అంత నారదుడు లక్ష్మీదేవికి ఒక సలహా ఇచ్చాడు, రుద్రాక్షను తిప్పి పంపడం కంటే దానికి సరిసమానంగా తూగే బంగారం పంపడం తగిన గుణపాఠం అవుతుందని అన్నాడు.

నారదుని మాటలు విన్న లక్ష్మీదేవి రుద్రాక్ష తులాభారాన్ని ఏర్పాటు చేసి రుద్రాక్ష బరువుకు తగినట్టుగా లక్ష్మీదేవి తన బంగారాన్ని త్రాసులో ఉంచింది. కానీ మొత్తము తన సంపదనంతా త్రాసులో ఉంచిన రుద్రాక్షకు సరిసమానముగా తూగకపోవడంతో లక్ష్మీదేవి ఆశ్చర్యపోయి ఏమి చేయాలో తోచక విష్ణువే దీనికి తగిన సలహా ఇవ్వగలడని ఆలోచించి, మహావిష్ణువు దగ్గరికి వెళ్ళి యేమిచేయాలని అడిగింది. అప్పుడు విష్ణువు లక్ష్మీదేవితో ఈ ఏడు లోకాల సంపదలు కూడా రుద్రాక్షకు సరితూగవని ఒక విబూది ఫలం త్రాసులో వేయమని చెప్పాడు. లక్ష్మీదేవి అలాగే చేయగా త్రాసు పైకి లేచింది. తన అజ్ఞానానికి లక్ష్మీదేవి సిగ్గుపడింది. మానవజాతికి మహాశివుడు అందించిన ఆపురూప సంపద రుద్రాక్ష అని రుద్రాక్షను నిష్ఠతో ధరిస్తే సకల పాపాలు తొలిగిపోయి మానసిక, శారీరక, శాంతి, సకల సంపదలనూ పొందుతారని మహావిష్ణువు లక్ష్మీదేవికి తెలిపినాడు.

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

## ఆరోగ్యానికి రుద్రాక్షలు :

రుద్రాక్షధారణ ఆరోగ్యరీత్యా కూడా ఎంతో మంచిది. వ్యాధులు-బాధలు ఉండవు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. మామిడిచెట్టును పోలినట్టుండే వృక్షం రుద్రాక్ష ఫలాలను ఇస్తుంది. శరదృతువులో ఫలిస్తుంది. ఫలం యొక్క పై పొర దళసరిగా ఉంటుంది. పండు రూపంలో దీన్ని సేకరించగలిగితే మంచిదే! దానంతట అదే ఎండి, గట్టి పడుతుంది. పండు పుల్లగా ఉంటుంది. వాత – కఫ దోషాలను నివారిస్తుంది. రుద్రాక్షధారణ క్షయరోగ నివారిణి. నీటిలో రుద్రాక్షను అరగదీసి మశూచి రోగాన్ని నివారించడం ఆయుర్వేదంలో మనకి తెలిసినదే! అలాగే తేనెలో అరగదీసి మూర్ఛరోగాన్ని పోగొట్టవచ్చు.

## రుద్రాక్ష మహత్యం

శ్లో || పంచ వక్త్రంతు రుద్రాక్షం పంచ బ్రహ్మ స్వరూపకమ్
పంచ వక్త్ర స్వయం బ్రహ్మ పుంహత్యంచ వ్యపోహతి



# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

అయిదు ముఖములగల రుద్రాక్ష పంచ బ్రహ్మ స్వరూపము. దీని ధారణ వలన బ్రహ్మహత్యా పాపమును తొలిగించును.

రుద్రాక్షలలో పలు రకాలు ఉన్నాయి వీటికి ఉండే చారలను బట్టి ముఖాలను నిర్ణయిస్తారు..



## పంచముఖి రుద్రాక్ష- అయిదు ముఖములు కలిగినది.పంచభూత స్వరూపము కాలాగ్ని స్వరూపం

### పంచముఖి రుద్రాక్ష మహత్యం

పంచముఖి కాలాగ్ని స్వరూపము. దీని ధారణ వలన సకల కోరికలు నెరవేరును. శత్రుజయం కలుగును, విష జంతువుల నుండి భయము కలుగదు. గుండెకు సంబంధించిన వ్యాధులు తొలుగును నరాల బలహీనత తగ్గును.

పగడము, స్పటికములు రుద్రాక్షలలో చేర్చి బంగారముతో గాని, వెండితో గాని గూర్చి ధరించిన అపరిమితమైన పుణ్యము ఆర్జించి రుద్రలోకము చేరును. శిరస్థానము చేయు సమయమున తలపై రుద్రాక్షనుంచి అభ్యంగ స్నానము

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

చేసిన మహాపుణ్యము.ఈ రుద్రాక్షను పాలిస్తున్నది గురుగ్రహం, కావున నీచ గురు గ్రహస్థితి ఉన్నవారు గురుపాపి ఆగు జాతక చక్రము కలవారు తప్పక ఈ పంచముఖి రుద్రాక్ష ధరించవలెను.

**రుద్రాక్షమాల ధరించవలసిన తిథులు:-**

1) పౌర్ణమి, త్రయోదశి, చతుర్దశి, మహాశివరాత్రి, మాస శివరత్రి, కార్తీక, మాస సోమవారము నందు ధరించవలెను.
2) మేష, కర్కాటక, తులా, మఖర, కుంభ, లగ్నములందు ధరించుట మంచిది.
3) అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, స్వాతి, ఆనురాధ, శ్రవణం, రేవతి నక్షత్రములతో ధరించుట శుభం.
4) కృష్ణ పక్షంలో(పౌర్ణమి తదుపరి బహుళ పాడ్యమి నుండి అమావాస్య వరకు) ధరిస్తే మంచిది. కార్తీకా మాసంలో చాలా మంచిది. లేదా మార్గశిర,భాద్రపద,పుష్య,శ్రావణ మసములలో మంచిది.
5) సాధారణంగా కార్తీక సోమవారమునందు లేదా సోమవారం ఉదయం ౬ గం. నుండి 7 గం. లోపు ధరించాలి.
6) ముఖ్యముగా దత్తజయంతి, గురు పౌర్ణమి, శివరాత్రి పర్వదినములందు దారణ చేయుట చాలా శ్రేష్టం.

**మూలమంత్రం**

ఓం హ్రాం ఆం స్వాహా – మూలమంత్రము

ఓం హ్రీం నమః

ఓం హ్రాం పంచ వక్త్రాయ (ఇతి పంచముఖ)

ఓం నమశ్శివాయ

## లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

7) మూలాధారణ చేయునపుడు రుద్రాక్ష మంత్రం 11 సార్లు జపించవలెను.

8) 108 గాని 54 గాని 27 గాని రుద్రాక్షలను మాలగా దరించవచ్చును.

### పంచముఖి రుద్రాక్ష ధరించు విధానం, మరియు ముఖ్య నియమాలు:-

1) ఐదుముఖములగల రుద్రాక్ష పంచాబ్రహ్మ స్వరూపము. దీని దారణతో పరమశివుడు ఆనందం పొందును.

2) రుద్రాక్షమాల ధరించగోరువారు ఓం నమఃశ్శివాయ అను పంచాక్షరి మంత్రమును 108 సార్లు జపించి ఆవు పాలతో శుద్ధి చేసి, శివాలయములో అభిషేకించి ధరించగలరు.

3) ఎల్లప్పుడు రుద్రాక్షమాల ధరించువారు కనీసం సంవత్సరమునకు ఒక సారి రుద్రాక్ష మాలకు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము చేయించుట చాలా మంచిది

### రుద్రాక్ష నియమాలు :

- నిద్రపోవునపుడు రుద్రాక్ష ధరించరాదు. తల క్రింద వుంచినా సుఖనిద్ర కలుగును
- ప్రతి 15 రోజులకొకసారి రుద్రాక్షలు శుభ్రపరచవలెను. కొద్దిగా వేడినీటితో శుభ్రపరచి అరగంట తరువాత మెత్తటి గుడ్డతో తుడిచి ఆవు నెయ్యి రాయవలెను.
- ఒక గ్లాస్సు మంచినీటితో పంచముఖి రుద్రాక్షను సాయంకాలం
- సమయంలో వేసి ఉదయాన్నే ఆనీటి స్వీకరించిన రక్తపోటు తగ్గును.
- రుద్రాక్ష ధరించి బహిర్భూమికి, స్మశానానికి వెళ్లరాదు. మాంసము, మద్యము సేవించరాదు.
- నిజమైన రుద్రాక్షలు నీటిలో పాలలో మునుగును. నకిలీవి తేలును.

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

- ❖ మహామృత్యుంజయ జపము రుద్రాక్షలతో జపించినా నరదృష్టి తగ్గును.
- ❖ **మానసికముగా**:- ఒత్తిడి, నిరాశ, నిస్పృహలు, నిలకడలేని స్వభావము తొలగించును
- ❖ **శారీరకముగా:-** రక్తపోటు, శ్వాసకోశ వ్యాధులు తొలగించును.
- ❖ **ఆధ్యాత్మికంగా:-** ధ్యానము, ఏకాగ్రత, సాధన, కలుగును
- ❖ రుద్రాక్ష దర్శించినా, ధరించిన , స్పృశించినా, పూజించినా సర్వకోరికలు నేరవేరును.
- ❖ రుద్రాక్షలు కాశీపుణ్యక్షేత్రములో శ్రేష్టమైనవి లభించును.
- ❖ ధారణకు వాడే మాలను జపానికి ఉపయోగించరాదు.
- ❖ జపానికి వాడేమాలను ధారణకు ఉపయోగించారదు.

## <u>రుద్రాక్ష వృక్షం</u>

రుద్రాక్ష వృక్షం ప్రపంచంలోని ప్రాచీన వృక్షాలలో ఒకటి. రుద్రాక్ష వృక్షం భారతదేశంలో దిగువ హిమాలయాలలో, నేపాల్లో మరియూ ఇండోనేషియాలో విరివిగా పెరుగుతాయి. ఈ వృక్షం పెరిగి పుష్పించి ఫలించటానికి కనీసం 15 నుండి 16 సంవత్సరాలు పడుతుంది.

మన ఆలయము నందు పంచమ రుద్రాక్ష పూజ సమయములో నేపాల్ నుండి తెచ్చిన పంచముఖి రుద్రాక్ష మొక్కను మహాన్యాసమంత్ర, సప్తనది జలములతో గంగ, యమునా, సరస్వతి, కావేరి,కృష్ణ, గోదావరి, పుష్కర, నైమిశారణ్య, గోముఖి, మరియు షిరిడి సాయి సన్నిధి నుండి తెచ్చిన పవిత్ర జలములతో, క్షీరముతో, మంగళవాయిధ్య, వేద స్వస్తి తో సంప్రోక్షన చేసి వృషారోపణ గావించబడినది. అచ్చటనుండి ప్రేతియేటా రుద్రాక్ష పూజకు చిగురిస్తూ ఏకాదశ రుద్రాక్ష పూజకు, మహాకుంభబిషేకం రోజున 11 రుద్రాక్ష పండ్లు కాసి దర్శనం ఇవ్వడం రామలింగేశ్వరుడి లీలా గా భావిస్తున్నాము.




<u>మన ఆలయము నందు ఉన్న రుద్రాక్ష వృక్షం, రుద్రాక్ష పండు ఫోటో :</u>

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

## శనిత్రయోదశి విశేషము

అమావాస్య ముందు శనికి ప్రీతికరము. పదిసంవత్సరముల కొకమారు కార్తీకమాసములో త్రయోదశి శనివారం కలిసివచ్చును.

## మాసశివరాత్రి విశిష్టత

సంవత్సరములో గల మాసములో కార్తీకమాసము అతి పవిత్రమైనది యేలననగా ఈ మాసము హరి హర స్వరూపము. ఈ మాసమున శివాలయములో శివుని దర్శించి, సంధ్యాసమయమున దీపారాధన చేసి పూజించినచో సర్వపాపములు హరించి కైలాసప్రాప్తినొందుదురు. ఆలయ ప్రాంగణమున జరుపబడు కార్తీక సమారాధనలో ఆ స్వామి ప్రసాదము భుజించుట పూర్వ జన్మ సుకృతము. అటువంటి పవిత్రమైన కార్తీక మాసములో, మాసశివరాత్రి నాడు శివునికి ప్రీతికరమైన లక్ష-మారేడుదలములు మరియు **లక్ష-రుద్రాక్షలతో** మహన్యాసపూర్వక, రుద్రాభిషేకం, రుద్రహోమం, గత **20 సంవత్సరములుగా** జరుపుట భక్తమహాశయులుకు మహదావకాశము.

## శ్లో || స్నపనేన వినాపూజ- సా పూజే నిష్ఫలం భవేత్

అనే ఆర్యోక్తిని అనుసరించి గ్రామము, రాష్ట్రము, దేశము, అతివృష్టి, అనావృష్టి, సర్వోపద్రవ, సర్వారిష్ట నివారణార్థం పరమేశ్వరస్య అత్యంత తేజోవిభవ ప్రాప్త్యర్థం ఈ స్నపనము చేయవలనని కారణాగమము చెప్పబడినది.

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీసాయి స్వామివార్ల ఆలయం నందు భగవాన్ శ్రీ షిరిడి సాయి శ్రీ సత్యసాయి బాబా వార్ల దివ్య అశీస్సులతో ఆ పరమశివుని ప్రీతికరమైన ఈ లక్ష రుద్రాక్ష పూజ అమలాపురం పట్టణములో ప్రప్రథముగా శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీసాయి స్వామివార్ల దేవస్థానము నందు **2001** సం''రం కార్తీకమాస, మాసశివరాత్రి మహాపర్వదినమున ప్రారంభించబడి, శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీసాయి స్వామివార్ల సంకల్ప బలముతో రాష్ట్రములో మరెక్కడ కనివిని ఎరగని రీతిలో ప్రతి సంవత్సరం కార్తీకమాస మాసశివరాత్రి మహాపర్వదినమున వరుసగా **"20"** సంవత్సరములు జరుపబడి, **02-12-2021 న "21 వ"** సంవత్సరంలోకి అడుగిడుచున్న ఇట్టి మహావిశిష్టత కలిగిన ఈ యొక్క మహిమాన్విత లక్ష రుద్రక్ష పూజను అతి వైభవోపేతముగా జరిపించుట మా పూర్వజన్మ సుకృతము.

## దేవస్థానం నందు లక్ష రుద్రాక్ష పూజ విధానం :

ప్రతి సంవత్సరం శరన్నవరాత్రులు లో విజయదశమి రోజ శమి పూజ లో ఆలయములో ఉన్న జమ్మివృక్షం దగ్గర లక్ష రుద్రాక్ష పూజ పనులుకి తొలి సంకల్పం గావించి, లక్ష రుద్రాక్ష పూజ ఆహ్వాన శుభపత్రిక మరియు రశీదు పుస్తకాన్ని పూజించి, ఆరోజు నుండి లక్ష రుద్రాక్ష పూజ పనులు ప్రారంబించడం జరుగుతుంది.

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

రుద్రాక్షలలో పంచముఖి రుద్రాక్ష అత్యంత ప్రధానమైనది. పరమశివునికి అత్యంత ప్రీతికరమైనది. అందరికి అందుబాటులో వుండే ఈ యొక్క పంచముఖముల గల రుద్రాక్షలు కాశీ మహా పుణ్యక్షేత్రము నుండి తెచ్చి పూజ్య స్వామీజీలు, మాతాజీలు, పీఠాధిపతులు, పుర ప్రముఖులు చేత సప్తనది జలములతో గంగ, యమునా, సరస్వతి, కావేరి, కృష్ణ, గోదావరి, పుష్కర, నైమిశారణ్య, గోముఖి, మరియు షిరిడి సాయి సన్నిధి నుండి తెచ్చిన పవిత్ర జలములతో, క్షీరముతో, మంగళవాయిధ్య, వేద స్వస్తి తో సంప్రోక్షన చేసి **సామూహికంగా** స్వామివారికి శతసహస్ర పంచముఖి రుద్రాక్ష పూజ 'లక్ష రుద్రాక్షలుతో', సర్వమంగళాదేవి అమ్మవారికి శతసహస్ర కుంకుమార్చన పూజ 'లక్షకుంకుమార్చన', సర్వవిఘ్నములు హరింపచేసే శ్రీ మోక్ష గణపతికి శతసహస్ర గరికపూజ 'లక్ష గరికలతో', కలియుగ ప్రత్యక్షదైవం
శ్రీ షిరిడీసాయిబాబా వారికి శతసహస్ర బిల్వార్చన 'లక్ష మారేడుదలములతో'
సమస్త గ్రహపీడా దోషాలను హరింపచేసే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి శతసహస్ర నాగవల్లి దళ పూజ, సింధూరముతో **భక్తులచేత శ్రీరామ వ్రాయించిన** 'లక్ష తమలపాకులతో' పూజలు మరియు గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం, మార్జనలు, త్రిశూలపూజ, ప్రధాన కలశారాధన, గోపూజ, మహాన్యాసమంత్రపఠనం, స్వామివారికి రుద్రాభిషేకం, సూర్య నమస్కారములు, సుందరకాండ పారాయణం, మహాలింగార్చన, మదనాగ్నిచే అగ్నిప్రతిష్టాపన, రుద్రహోమమం మూలమంత్ర, శాంతిహోమములు, ధూపోత్సవం జ్యోతిర్లింగార్చన, పూర్ణాహుతి, శాంతికళ్యాణము, నీరాజన మంత్రపుష్పములు, స్వస్తివచనములు, చతుర్వేదపఠనము, **పూజ్య స్వామీజీలు, మాతాజీలు, పీఠాధిపతులు, ప్రముఖులు** చేత **అనుగ్రహభాషణములు**, ఇత్యాది పూజాది కార్యక్రమములు **ఆచార్య బ్రహ్మత్వమున** 22 మంది ఋత్వికులచేత స్వామివారి

## లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

కరుణా కటాక్షములతో ఇత్యాది బృహత్కర కార్యక్రమములు భక్తిశ్రద్ధలతో ఈ పవిత్ర మాసములో జరుపుట భక్తమహాశయులుకు మహదావకాశము.

### లక్ష రుద్రాక్ష పూజా సంకల్పం :

ప్రతి ఇంట రుద్రాక్ష మరియు ఒక ఆధ్యాత్మిక గ్రంధం ఉండాలని ఆకాంక్షతో గత 20 సంవత్సరములుగా భక్తులకు ఈ పూజలో స్వయముగా గాని వారి గోత్రనామములతో గాని పూజలు చేయించుటకు ఆ పరమశివుడు మాకు ఇట్టి అవకాశమును రూపుదిద్దినందుకు మా జన్మ ధన్యము. ఈ పూజలో పాల్గొను వేలాది భక్తులకు ప్రతియేటా స్వామివారి అన్నప్రసాదముతో పాటు రుద్రాక్ష మాల, ఒక ఆధ్యాత్మిక గ్రంధము స్వామి వారి ఫోటో నిర్విఘ్నముగా గత 20 సంవత్సరములు అందచేస్తునందుకు గర్విస్తున్నాము.

## సంవత్సర వారి లక్ష రుద్రాక్ష, లక్ష కుంకుమార్చన లక్ష గరిక లక్ష పత్రి లక్ష తమలపాకు పూజాధి సమాచారం :

2001 వ సంవత్రములో నుండి అత్యంత వైభవంగా నేటి 20 వ లక్షరుద్రాక్ష పూజ వరుకు పీటాధిపతులు, స్వామీజీలు, మాతజీలు, పురప్రముఖులు మరియు సుమారు 55,000 మంది భక్తులు స్వయముగా వారిగోత్ర నామాలతో ఈ లక్ష రుద్రాక్ష పూజలలో పాలుపంచుకోవడం జరిగినది. పూజలో పాల్గొనిన భక్తులకి పూజ అయిన మరుసటి రోజ బ్రాహ్మీమూహర్తకాలమున లక్ష రుద్రాక్షలతో కొలువుతీరిన ఆ స్వామివారికి నీరాజన మంత్రపుష్పములు గావించి, భక్తులు తేజోమూర్తి అయిన శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర

# లక్ష రుద్రాక్ష పూజాఫల విశేషము

దివ్యాలింగ స్వరూపాన్ని దర్శించుకున్న తర్వాత ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని మొదల పెట్టడం ఆనవాయితీగా వస్తునది.

లక్ష రుద్రాక్ష పూజ సంకల్ప బలముతో నేటికి సుమారు 55,000 మంది భక్తులకు ఒక ఆధ్యాత్మిక గ్రంథం మరియు రుద్రాక్ష మాల అందచేసినందుకు గర్విస్తున్నాము.





## లక్ష రుద్రాక్ష పూజా రూపకల్పన

పది పుష్పములు కూడితే గాని పుష్పమాల ఒనగురాదు. పది నీటి బిందువులు కూడితేగాని నది జలము ఏర్పడదు. అట్లే పదిమంది భక్తులు కుడితే కానీ దైవ కార్యము చేయుట కష్టము.

ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మా తాతగారైన శ్రీ రామచంద్రయ్య గారు, మా బామ్మగారయినా శ్రీమతి సీతారామమ్మ గార్ల కలల సాఫల్యము, సార్ధకము చేయు అదృష్టము శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీసాయి స్వామివారు నాకు కల్పించుట మహద్భగ్యము.

ఈ మహా లక్షరుద్రాక్ష పూజాది కార్యక్రమాలు మొదట 3 సంవత్సరాలు చేయుటకు సంకల్పించి, 2001వ సంవత్సరములో బ్రహ్మ శ్రీ అభినవ పరాశర శ్రీ బంధకవి రామజోగేశ్వరావు


**మాచిరాజు రవి కుమార్**, ఛైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త

8-2-35, మాచిరాజు వీధి, అమలాపురం

Mobile: +91 99633 22200, 93478 22200

E-mail: smrdevasthanam@gmail.com | www.smrdevasthanam.com

follow us on : smrdevasthanam YouTube smrdevasthanam





గారిచే మొదటి రుద్రాక్ష పూజ ప్రారంభింపబడినది. కానీ స్వామీజీలు, భక్తులు మరియు పురప్రముఖులు ఈ మహా లక్షరుద్రాక్ష పూజాది కార్యక్రమాలు ప్రతి ఏటా జరుపమని, మమ్మలిని నిరంతరం ప్రోత్సహిస్తూ, ప్రతి ఏటా వేలాది భక్తులు స్వయంగా కానీ వారి గోత్రనామాలతో పూజలో పాలుపంచుకుని, గత 19 సంవత్సరములుగా మమల్ని ముందుకు నడుపుతూ వచ్చారు. **ముఖ్యముగా**, మా గురుదేవులు ఆలయ విశిష్ట సభ్యులు శ్రీ వాడ్రేవు శ్రీనివాసరావు గారు మరియు సహచర కమిటీ సభ్యులు నాతో సమానుముగా అహర్నిశలు ప్రతి కార్యక్రమునకు అన్ని రకములుగా నాకు చేదోడు వాదుడుగా వుంటూ ఈ మహిమాన్విత రుద్రాక్ష పూజాది కార్యక్రమాలు అత్యంత వైభవముగా గావించుటకు తోడ్పడిన వారికి మరియు ఎందరో మహానుభావుల యొక్క సహాయ సహకారములుతో ధన, వస్తు, సేవా రూపంలో అందించిచు ,


**మాచిరాజు రవి కుమార్**, చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త

8-2-35, మాచిరాజు వీధి, అమలాపురం

Mobile: +91 99633 22200, 93478 22200

E-mail: smrdevasthanam@gmail.com I www.smrdevasthanam.com

follow us on : smrdevasthanam YouTube smrdevasthanam



# శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీసాయి స్వామివార్ల దేవస్థానం

శివాలయం వీధి, అమలాపురం

స్థాపితం : 1947

శ్రీస్వామివార్ల పూజాది కార్యక్రములకు తోడ్పడుచున్నవారికి పేరుపేరునా శతకోటి పాదాభి వందనములు మరియు నా హృదయపూర్వక కృతజ్ఞతులు తెలియచేస్తూ...

మీకు శ్రీ సర్వమంగళ రామలింగేశ్వరుడు, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడీ సాయి , దత్తాత్రేయ స్వామివార్ల సంపూర్ణ కరుణ కటాక్షములు ఎల్లవేళలా కలుగచేసి ఆయురారోగ్య, ఐశ్వర్యములు ప్రసాదించాలి అని కోరుచు ..

సదా స్వామి సేవలో...

మీ...

మాచిరాజ రవి కుమార్ ,

చైర్మన్- వంశపారంపర్య ధర్మకర్త

శ్రీ సర్వమంగళ రామలింగేశ్వర ప్రసన్నాంజనేయ షిరిడీ సాయి స్వామివార్ల దేవస్థానం


మాచిరాజు రవి కుమార్, చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త

8-2-35, మాచిరాజు వీధి, అమలాపురం

Mobile: +91 99633 22200, 93478 22200

E-mail: smrdevasthanam@gmail.com | www.smrdevasthanam.com

follow us on : smrdevasthanam YouTube smrdevasthanam